



# అట్టహాసంగా మహిళా టీ20

# క్రికెట్ లీగ్ ప్రారంభం

- జూన్ 6వ తేదీ వరకూ 6వ జాతీయ 'మహిళా క్రికెట్ లీగ్'
- 12 రాష్ట్రాల నుండి పాల్గొంటున్న మహిళా క్రికెటర్లు
- క్రీడల నిర్వాహకులు డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ ను అభినందించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, మే 30, కెరటం న్యూస్**

అధునాతన సౌకర్యాలతో అంతర్జాతీయ పోటీలకు ఖమ్మం నగరం వేదికగా మారిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ విమెన్స్ టీ20 అసోసియేషన్, ఆలిండియా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సర్దార్ పటేల్ మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి మహిళా టి20 క్రికెట్ లీగ్‌ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రముఖ వైద్యులు, తెలంగాణ విమెన్స్ టీ.20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ... ఖమ్మంలో క్రీడాకారులకు అవ సరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఖమ్మం వేదికైందని తెలి పారు. ఒకప్పుడు సర్దార్



## జాతీయ స్థాయి మహిళా క్రికెట్ లీగ్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్




పటేల్ మైదానం తెలంగాణ వచ్చిన తర్వాత ఏవిధంగా రూపాంతరం చెందిందో చూడాలన్నారు. అన్ని రకాల క్రీడ లకు అవసరమైన ఏర్పాట్లను అధునాతన సౌకర్యాలతో కల్పించినట్లు తెలిపారు. క్రీడాకారులు వసతులను సద్వినియోగం చేసుకోని క్రీడల్లో రాణించాలని కోరారు. మహిళా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వహా కులను మంత్రి అభినందించారు.

### అట్టహాసంగా ప్రారంభమైన విమెన్స్ టీ 20 క్రికెట్ లీగ్...

ఖమ్మం గుమ్మంలో మరో అతిపెద్ద మహిళా క్రికెట్ లీగ్‌కు వేళ్కెంది. వరుసగా ఆరోసారి మహిళా క్రికెట్ లీగ్ పోటీలకు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికైంది. తెలంగాణ విమెన్స్ టీ20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఈ మెగాటోర్నీకి మొత్తం 12 రాష్ట్రాలనుండి మహిళా క్రికెటర్లు పాల్గొంటున్నారు. పూర్తిగా ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో తళుకులీనే క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తెలంగాణ విమెన్ టీ.20క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు.

### 12 రాష్ట్రాల నుండి మహిళా క్రికెటర్లు...

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ పోటీలకు తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్, డయ్యూ-డామన్, మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మహిళా క్రికెటర్లు, టీం మేనేజర్లు, టీం కోచ్‌లు తరలిరానున్నారు. ఖమ్మంలో జరిగే పోటీల్లో పాల్గొనే వారికి వసతి, భోజన ఏర్పాట్లు, డ్రస్సులు యువం పౌండేషన్ చైర్మన్ డా.ప్రదీప్‌కుమార్ అందజేస్తారని టోర్నమెంట్ ఆర్గనైజర్ మతిన్ మీడియాకు వెల్లడించారు. ఈ మెగా టోర్నీకి ఏడబ్ల్యూఐసీఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, సీనియర్ మహిళా క్రికెటర్లు పాలకుర్తి ఝాన్సీ, వి.వినోద, పద్మ, రాధిక, కల్యాణి, ప్రశాంతి, శివ, విజయ్ చౌదరి తదితరులు పాల్గొంటారని టోర్నీ ఆర్గనైజర్ వెల్లడించారు. యువం జిల్లా కన్వీనర్ రాజా టోర్నమెంట్ నిర్వహణలో ఉంటారని అన్నారు. తెలంగాణ జట్టుకు ఝాన్సీ, వినోద, శివ కోచ్‌లుగా ఉంటారని . సాయంత్రం 4.30 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు టోర్నమెంట్‌లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తారని తెలంగాణ విమెన్స్ టీ.20క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, పోటీ నిర్వహకులు, తెలంగాణ విమెన్స్ టీ20 క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, కోచ్‌లు పాల్గొన్నారు.